## మేడారం ఘోర విపత్తుపై

# ఎన్‌ఆర్‌ఎస్సీ విచారణ



**వరంగల్,-నవభూమి:** ములుగు జిల్లా మేడారం అడవుల్లో ఘోర విపత్తుపై ఎన్‌ఆర్‌ఎస్సీ, వాతావరణ శాఖ విచారణ చేపట్టింది. అడవుల్లో వాతావరణ పరిస్థితులను ఎన్‌ఆర్‌ఎస్సీ నమోదు చేసుకుంది. 2018 జనవరి 22న మేడారంలోని చిలకల గుట్టలో టోర్నడోలాంటి సుడిగాలి బీభత్సం సృష్టించింది. ఆనాడు సుడిగాలి ఫోటోలను ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ వీరగోని హరీష్ క్యాప్చర్ చేశారు. మేడారంలో అడవుల్లో టోర్నడోలా బీభత్సం వల్లే అడవులు ధ్వంసమైనట్టు అధికారులు నిర్ధారణకు వస్తున్నారు.అలాగే మేడారం అడవుల్లో ఘోర విపత్తుపై ప్రభుత్వానికి అటవీ రక్షణ ప్రధానాధికారి డోబ్రియాల్ని రెండు రోజుల క్రితం నివేదిక ఇచ్చారు. క్లౌడ్ బరస్ట్ వల్లే ఈ విపత్తు సంభవించిందని... మేఘాలు కిందకు వచ్చి బరస్ట్ కావడంతోనే చెట్లు నేలకూలాయని తెలిపారు. 3 కిలోమీటర్ల పొడవు, 2 కిలో మీటర్ల వెడల్పులో 204 హెక్టార్లలో 50వేల చెట్లు కూలాయన్నారు. క్లౌడ్ బరస్ట్ ఎందుకు జరిగిందో తెలుసుకోవాలని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ తెలియజేశామన్నారు. కూలిన చెట్లను వారంలోగా డిపోలకు తరలిస్తామన్నారు. మేడారం అడవుల్లో చెట్ల వేళ్లు లోతుగా లేవని... అందుకే వందల ఎకరాల్లో అడవి ధ్వంసమైందని ప్రభుత్వానికి పంపిన నివేదికలో పీసీసీఎఫ్ పేర్కొన్నారు.కాగా.. ఆగస్టు 31న ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం అడవుల్లో సుమారు 50 వేల చెట్లు నేలమట్టమైన విషయం తెలిసిందే. 200 హెక్టార్లలో విస్తరించి ఉన్న ఈ అడవుల్లో పెద్దఎ త్తున గాలిదుమారం, సుడిగాలుల బీభత్సంతో మహావృక్షాలు సైతం చిగురుటాకుల్లా రాలిపోయినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నెల 1న పరిశీలనకు వెళ్లిన అధికారులు.. ఈ దృశ్యాలను చూసి, షాక్‌కు గురయ్యారు. అయితే.. టోర్నడోల్లాంటి బలమైన సుడిగాలులే ఈ స్థాయిలో చెట్లను కూల్చివేస్తాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. "టోర్నడోలు ఒక స్పష్టమైన మార్గంలో వెళ్తాయి. కుప్పకూలిన చెట్లు కూడా ఒకవైపే పడి ఉన్నాయి. భారీ వృక్షాలు కూడా నేలకొరగడాన్ని బట్టి.. కనీసం గంటకు 120 కిలోమీటర్ల వేగంతో వీచిన గాలులే దీనికి కారణమై ఉండొచ్చు" అని వివరించారు. అయితే 50 వేల చెట్లు ఒకేసారి నేలకొరగడంపై సమగ్ర విచారణ జరుపుతున్నట్లు అటవీ అధికారులు తెలిపారు. ఈ ఘటనపై డీఎఫవో రాహుల్ జావేద్ నేతృత్వంలోని బృందం ఉపగ్రహ డేటా, భారత వాతావరణ శాఖ(ఐఎండీ), నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్(ఎన్ఆర్ఎససీ)తో కలిసి పరిశీలన జరుపుతోంది. మంగళవారం ఆయన.. సీసీఎఫ్ ప్రభాకర్‌తో కలిసి తాడ్వాయ్-మేడారం అడవుల్లో నేలమట్టమైన చెట్లను పరిశీలించారు.








## గణపతి మండపాల వద్ద కుంకుమ పూజలు, అన్న ప్రసాదాలు,భజనలు






# నవభూమి వరంగల్



అనుబంధం

13 సెప్టెంబర్,2024 శుక్రవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


# ఎరువుల దుకాణాలను తనిఖీ

## చేసిన వ్యవసాయ శాఖ అధికారులు

**కాటారం,సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:**మహాదేవాపూర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కె.శ్రీపాల్ ఆద్వర్యంలో గురువారం రోజున కాటారం మండలం లోని దామెరకుంట,గంగారం గ్రామాలలో విస్తృతంగా పర్యటించి పలు ఫెర్టిలైజర్ దుకాణాలను తనకీ చేసారు.దామేరకుంట లోని కెడిసిఎంఎస్,గంగారం గ్రామం లోని డిసిఎంఎస్ లను తనకీ చేసారు. ఎరువులకు కు సంబంధించి స్టాక్ వివరాలు, అమ్మకాల వివరాలు,స్టాక్ రిజిస్టర్ వివరాలు క్షుణ్ణంగా పరిశీలించారు.యూరియా బస్తాలను అధిక రేట్లకు అమ్మ కూడద్ధని, అక్రమంగా తరలించవద్దని హెచ్చరించారు.షాప్ పత్రాలు, లైసెన్సులు పరిశీలించి తగు జాగ్రత్తలు,సూచనలు సలహాలు ఇచ్చారు.ఎలాంటి అక్రమాలకు పాల్పడిన చట్ట రీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.డివిజన్ లోని అన్ని డిసిఏంఎస్ లు, కెడిసిఎంఎస్ లు,పీఏసిఎస్ లు క్రమ విక్రయాల లో అవకతవకలు జరుగకుండా చూసుకునే బాధ్యత డీలర్లదే అని హెచ్చరించారు. ఒకవేళ అక్రమాలకు పాల్పడితే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసు కొనడునని తెలిపారు.ఈ తనకీ ల్లో మహాదేవపూర్ డివిజన్ వ్యవసాయ సంచాలకుడు కె.శ్రీపాల్,కాటారం మండల వ్యవసాయ అధికారి ఎస్.పూర్ణిమ,విస్తరణ అధికారి రాజన్నలు పాల్గొన్నారు.





# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక

### శంకరాంపల్లిలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం





**కాటారం,సెప్టెంబర్ 12 నవభూమి ప్రతినిధి:** కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల శంకరాంపల్లి గ్రామంలో గురువారం డ్రై డే కార్యక్రమం నిర్వహించి,ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి అవసరం ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.గ్రామంలో డ్రై డే కార్యక్రమం నిర్వహించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,దోమలు కుట్టకుండా, పుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాల్లో కొబ్బరి బోండాలు,పాత టైర్లు,ప్లాస్టిక్ కవర్లు లేకుండా చూసు కోవాలని సూచించారు. మన ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్, కలరా,చికెన్ గున్యా వ్యాధులు వ్యాప్తి చెందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఏంఎల్‌ఎచ్ పి డాక్టర్.ప్రియాంక,హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య,ఏఎన్‌ఎం లు నాగరాణి,సునిత,సరిత ఆశా వర్కర్లు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సులో వ్యథ.. కరీమాబాద్‌లో వృథా!

**వరంగల్ –నవభూమి:** గ్రేటర్ వరంగల్ ఇంజినీర్ల అశ్రద్ధకు దర్పణం ఈ చిత్రం. వరంగల్ పాతబస్తీ ఉర్సులో తాగు నీరు అందక ప్రజలు వ్యథ చెందుతుంటే..కరీమాబాద్‌లో తాగునీరు వృథాగా నేలపాలవుతోంది. 40వ డివిజన్ ఉర్సు సుభాష్‌నగర్, బొడ్రాయి, కురుమవాడ, ఎస్సీ కాలనీ, కుమ్మరివాడ ప్రాంతాల్లో 950 నల్లా కనెక్షన్లకు నీటి సరఫరా లేదు. 80 శాతం ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువ కుటుంబాలే. తాగునీటి కోసం తండ్లాడుతున్నారు.కరీమాబాద్ బొమ్మలగుడి, గుండు బావి, కామునిపెంట, కరీమాబాద్ ప్రధాన రోడ్డులో 24 గంటల పాటు నీటి సరఫరా అవుతోంది. చాలా చోట్ల మిషన్ భగీరథ కుళాయిలకు నీళ్లు ఆపే పరికరాలు లేవు. శుద్ధిపరిచిన తాగునీళ్లు మురుగుకాలువల్లోకి వెళ్తున్నాయి. కొందరి ఇళ్ల ముందు నల్లా నీళ్లతో నడకదారులు పాకురు పట్టాయి. తాగునీటి సరఫరా ఆపండి మహాప్రభో అని కరీమాబాద్ ప్రజలు కోరుతున్నారు. తాగునీళ్లు వృథావుతున్నాయి.



## గణపతి మండపాల వద్ద కుంకుమ పూజలు,

# అన్న ప్రసాదాలు,భజనలు













**కాటారం,సెప్టెంబర్ 12 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలంలో పలు గ్రామాలలో వీధి వీధిన గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం రోజున సబ్ స్టేషన్ పల్లె గణేష్ మండపం వద్ద గణపతి నవరాత్రుల్లో బాగంగా ప్రత్యేక పూజలు,భజన, కీర్తనలు చేసారు. ఎర్రగుంటపల్లె గణేష్ మండపం వద్ద కుంకుమ పూజలు నిర్వహించి,మాచర్ల వెంకటస్వామి,కొట్టే వెంకటస్వామి దంపతుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి రోజు మధ్యాహ్నం ఎర్రగుంటపల్లె గణేష్ మండపం వద్ద అన్న ప్రసాద వితరణ ఉంటుందని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గౌరోజు శ్రీనివాస్ తెలిపారు.నవరాత్రుల్లో బాగంగా ఆరవ రోజు గారెపల్లి గ్రామం లోని లక్ష్మీ దేవర ఆలయం లో గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, కాటారం మాజీ ఎంపీటీసీ తోట రజిత – జనార్దన్ దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ చేసారు.ఈ మండపం వద్ద గణపతికి 51 కేజీ ల లడ్డు ను నైవేద్యంగా పెట్టారు.ఈ లడ్డూను నవరాత్రులు తర్వాత లక్కీ డిప్ ద్వారా తీయబడునని కమిటీ సభ్యులు తెలిపారు.రుసుం 10/– చెల్లించి గణేష్ మండపం వద్ద పేరు నమోదు చేసుకోగలరని మిత్ర మండలి సభ్యులు పేర్కొన్నారు.రెడ్డిగాండ్ల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద కూడా గణపతికి ప్రత్యేక పూజలు,కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహించారు.ఆదర్శనగర్ గణేష్ మండపం వద్ద కాలని వాసులు గణపతికి ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ చేసారు.గారెపల్లి హనుమాన్ టెంపుల్ లో ఏక్కాహం (24 గంటల భజన) కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు.అనంతరం పీచర రామకృష్ణా రావు,సంతొషం శ్రీనివాస్ రెడ్డి,చల్ల జక్కిరెడ్డి,బండం తిరుపతి రెడ్డి,రత్న చిన్న సమ్మిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ చేసారు.చింతకాని శ్రీ చెన్న కేశవ స్వామి దేవాలయంలో గురువారం చెన్నకేశవ సారస్వత భజన మండలి,చెన్నకేశవ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో (ఎక్కాహం) 24 గంటల భజన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం కాటారపు లాస్య – రాకేష్ ధపతుల ఆద్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ చేసారు.చింతకాని క్రాస్ గణేష్ నగర్













గణపతి మండపం వద్ద అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించారు.దంతలపల్లె గ్రామంలో గణేష్ మండపం వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏకాహం నిర్వహించి అన్నప్రసాద వితరణ చేసారు.ఆరవ రోజు గణపతి పూజా కార్యక్రమంలో భక్తులు భక్తి శ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# గారెపల్లి వాసి శంకర్ నాగ్‌కు ఓయూ డాక్టరేట్

**కాటారం,సెప్టెంబర్ 12 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గారెపల్లి గ్రామానికి చెందిన తడుకమట్ల రమాదేవి – రమేష్ దంపతుల కుమారుడైన తడకమట్ల శంకర్ నాగ్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం వాణిజ్య శాస్త్ర విభాగంలో డాక్టర్ బి. సంధ్యారాణి పర్య వేక్షణలో ఏ స్టడీ ఆన్ ఎవాలూయేషన్ ఆఫ్ ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన అండ్ ఫార్మర్స్ పర్సెప్షన్ ఇన్ సెలెక్ట్ డిస్టిక్స్ ఆఫ్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై ఐదు సంవత్సరాల పాటు పరిశోధన చేసి విశ్వవిద్యాలయానికి,సమర్పించి నందుకు గాను,ఈ పరిశోధనను పరిశీలించిన పరీక్షల నియంత్రణ అధికారులు తేది 03/09/2024 మంగళవారం రోజున డాక్టరేట్ ప్రధానం చేస్తూ ప్రకటన విడుదల చేశారు.శంకర్ నాగ్ ప్రస్తుతం జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గా బిఎస్ఎన్ఎల్ సంస్థ లో ఉద్యోగం చేస్తున్నారు.ఈ సందర్భంగా శంకర్ నాగ్ కు విశ్వవిద్యాలయ అధికారులు, గురువులు,మిత్రులు,అభినందనలు తెలియ జేశారు.అదే విధంగా కుటుంబ సభ్యులతో పాటు పుర ప్రముఖులు,మిత్రులు అభినందనలు తెలియజేశారు.



# కోటి లలితా సహస్రనామ పారాయణం

## భక్తి శ్రద్ధలతో పారాయణంలో పాల్గొన్న కాటారం ఆర్యవైశ్య మహిళలు



**కాటారం,సెప్టెంబర్ 12 నవభూమి ప్రతినిధి:**కోటి లలిత సహస్ర నామ పారాయణం కోసం ఆసక్తిగల మహిళలందరూ ఒకే గళం ఒకే కంఠంతో శ్రీ మాత్రే నమః అనుగ్రహంతో గురువారం ఉదయం పదకొండున్నర గంటలకు కోటి కంఠగానం చేశారు. బెంగళూరు కు చెందిన ఇంతి మీ వాసవి సిస్టర్స్ నాద నీరాజనం సేవా ఉచిత సంగీత శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమానికి పిలుపునివ్వగా కాటారం మండల కేంద్రంలో మహిళలు కోటి లలిత సహస్రనామ పారాయణం నిర్వహించారు.ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు మహిళలు గృహాల లోను,దేవాలయాలు,సామూహికంగా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా లోని వివిధ గ్రామాల లో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఉన్న చోటే కూర్చొని ఒకే సారి కోటి కంఠగానంతో అనగా ఒకే రోజున ఏక కంఠంలో ఒకే సమయములో అందరు ఒక్క సారి లలిత సహస్రనామ పారాయణం చేశారు.దీనిని బెంగళూరు లోని శ్రీ మహా ప్రత్యంగిరా దేవికి సమర్పించారు.ఈకార్యక్రమం లో కాటారం గ్రామానికి చెందిన ఆర్యవైశ్య మహిళలు బచ్చు ప్రేమలత,పవిత్రం నిర్మల,మద్ది శ్రీదేవి,మద్ది నీరజ,బీరెళ్ళి పావని,చంద శోభ,అల్లాడి భువనేశ్వరి,ఓల్లాల మాధవి,ఆయించ లహరి, అల్లాడి వరలక్ష్మి,అల్లాడి సంతోషి,మౌనిక,నిఖిత లు పాల్గొన్నారు.

# పుర ఆదాయం పెంపుపై దృష్టి



**భూపాలపల్లి, –నవభూమి:** భూపాలపల్లి మున్సిపాలిటీ ఆదాయ వనరుల పెంపుపై పాలక వర్గం, అధికారులు ప్రత్యేక దృషి సారించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు.సరిపడ నిధులు ఉంటేనే పట్టణ ప్రజల మౌలిక సదుపాయాలకు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. స్థానిక పురపాలక సంఘం సమావేశ మందిరంలో గురువారం మున్సిపల్ ఛైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యేతో పాటు కలెక్టర్ రాహుల్ శర్మ, ఇన్‌ఛార్జి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి హాజరయ్యారు. జిల్లా కేంద్రంలోని జయశంకర్ విగ్రహం సమీపంలో సర్వే నెంబరు 324, పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూముల్లో వాణిజ్య సముదాయాన్ని నిర్మిస్తే ంమున్సిపాలిటీకి ఆదాయం పెరుగుతోందన్నారు. పురపాలక సంఘం పరిధిలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి చుట్టూ ఇనుప కంచె ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ స్థలాల్లో అవసరమైన ప్రభుత్వ కార్యాలయాలు, గురుకులలు నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా అన్నారు. సమావేశానికి హాజరు కానీ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.నాలుగు ప్రాంతాల్లో జంక్షన్ అభివృద్ధి..గణేష్ చౌక్, అంబేద్కర్ కూడలి, జయశంకర్ విగ్రహం ప్రాంతంతో పాటు మంజూరునగర్ బస్టాండ్ ఏరియాలో జంక్షన్ అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ నాలుగు ప్రాంతాల్లో రోడ్లు వెడల్పు చేస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయన్నారు. కోతులు, శునకాల బెడద నివారణకు పట్టణంలో రోడ్ల పక్కన ఉన్న చికెన్ విక్రయదారులను బస్టాండ్ ప్రాంతంలోని షెడ్డులకు తరలించాలన్నారు. కృష్ణాకాలనీలోని అయ్యప్ప స్వామి ఆలయం సమీపంలోని బెల్ట్ షాపులు, మాంసం విక్రయాలను తొలగించాలని కౌన్సిలర్లు నూనే రాజు, ఎడ్ల మౌనిక, యుగేంధర్, అనిల్ కోరారు. రోడ్లపై చెత్త చెదారం పేరుకుపోయి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని కౌన్సిలర్లు ఆరోపించారు. సుభాష్‌కాలనీ రోడ్డు విస్తరణ పనుల్లో జాప్యం జరుగుతుందని, అదే రోడ్డుపై వార సంత నిర్వహణ, బొగ్గు, ఇసుక లారీలు తిరగడంతో నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. వార సంతను పాత ఎర్ర చెరువు ప్రాంతానికి మార్చాలని కౌన్సిలర్లు మురళీధర్, కన్నం యుగేందర్, దాట్ల శ్రీను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

# చీకట్లో వెలుగులు



**మహబూబాబాద్, –నవభూమి:** వరద బాధితుల్లో భరోసా నింపేందుకు జిల్లాలోని మరిపెడ, డోర్నకల్ మండలాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర విపత్తు నిర్వహణ బృందాలు బుధవారం పర్యటించాయి.బృంద సభ్యులు రెండు బృందాలుగా విడిపోయి మరిపెడ మండలం అబ్బాయిపాలెం, గాలివారిగూడెం, పురుషోత్తమాయగూడెం, ఉల్లేపల్లి, సీతారాం తండాలో, డోర్నకల్ మండలం ముల్కలపల్లిలో పర్యటించి బాధితుల, రైతుల కష్టాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాలుగా ఆదుకుంటామని వారికి ధైర్యం చెప్పారు. దాదాపు 3 గంటల పాటు బృందాల పర్యటన సాగింది.ఖమ్మం జిల్లా తిర్మలాయపాలెం మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటనను ముగించుకున్న కేంద్ర బృందం సాయంత్రం 6:31 గంటలకు మరిపెడ ఆర్అండ్‌బీ విశ్రాంతి భవనానికి చేరుకుంది. వారికి కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్అండ్‌బీ ఎస్ఈ నాగేంద్రరావు, తొర్రూరు ఆర్డీవో నర్సింహారావు, తహసీల్దార్ సైదులు, నీటిపారుదల, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్‌శాఖల అధికారులు ఘనస్వాగతం పలికారు.చలించిన సభ్యులు మరిపెడ నుంచి ఉల్లేపల్లికి 7:25కి చేరుకున్నారు. వరదలతో కలిగిన నష్టాలకు సంబంధించి ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను తిలకించగా వాటి గురించి కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ వివరించారు. ఆ తర్వాత బాధితులతో మాట్లాడారు. బాధితురాలు బొడ్డు కోటమ్మ వరద ఎలా వచ్చిందో వివరించారు. ఆమె కుమారుడు బొడ్డు సురేష్ హిందీలో ఆ రోజు సంభవించిన విపత్తు గురించి చెప్పడంతో బృందసభ్యులు చలించారు. ఆ తర్వాత వాగు ఏవైపు ఉందో చూసేందుకు వెళ్లారు. చీకటిగా ఉండడంతో సాధ్యపడలేదు. ఇంతలో మరో బాధితుడు బి.ఎల్లయ్య వచ్చి సార్ 'నాకున్న పొలం దెబ్బతింది. పది గొర్రెలు వరదలో కొట్టుకుపోయాయి. రెండు క్వింటాళ్ల బియ్యం తడిసి వాసనపట్టడంతో పడేశాను. నాకు ఏదోలా సాయం చేయండి' అంటూ గోడును వెళ్లబోసుకున్నారు. ఆయన బాధను విన్న బృంద సభ్యులు అన్ని రాసుకున్నాం. మీరు ధైర్యంగా ఉండడం ఏం కాదంటూ ముందుకు కదిలారు.బాధితుల గోడు తెలుసుకుని ఉల్లేపల్లి నుంచి 7:53కు సీతారాం తండాకు చేరుకున్న బృంద సభ్యులు ప్రాథమిక పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను తిలకించారు. కలెక్టర్ వరదలకు సంబంధించిన వీడియోలను చూపించి నష్టాలను వివరించారు. ఆ తర్వాత తండాలో కొంత దూరం పర్యటించి తిరుగు ప్రయాణంలో బాధితులు ఇస్లావత్ మంగిలాల్, గుగులోత్ భీముడు ఇళ్ల వద్దకు వెళ్లి వారితో మాట్లాడి ధైర్యం చెప్పారు. 8:18కు సీతారాం తండా నుంచి డోర్నకల్ మండలం ముల్కలపల్లికి వెళ్లారు. మరో బృందం తెగిన రహదారులు, దెబ్బతిన్న పంటలను పరిశీలించింది.సర్వం కోల్పోయాం.. ఆదుకోండయ్యా!! ఈ దంపతుల పేర్లు దర్శన్‌లాల్–సోమమ్మ. వీరు డోర్నకల్ మండలం ముల్కలపల్లి ఎస్సీ కాలనీవాసులు. ఈనెల 1న పోటెత్తిన ఆకేరు వాగు ప్రవాహంలో వీరి ఇల్లు పూర్తిగా మునిగింది. బుధవారం రాత్రి 9.10 గంటలకు వీరి ఇంటిని కేంద్ర బృందం సందర్శించింది. వరదల్లో సర్వం కోల్పోయినట్లు బాధితులు తమ గోడు వినిపించారు. ఆదుకోవాలని విన్నవించారు. దీంతో బృందం ప్రతినిధులు వరద ఎంత ఎత్తులో ప్రవహించింది? విద్యుత్తు వ్యవస్థ ఏమైనా దెబ్బతిందా? అని అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాలుగా కేంద్రం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.కష్టాలు తెలుసుకుని ఖమ్మం పయనమై మరిపెడ మండలం సీతారాం తండా నుంచి డోర్నకల్ మండలం ముల్కలపల్లికి రాత్రి 9:05కు బృందాలు చేరుకున్నాయి. 30 నిమిషాల పాటు వరద ప్రభావిత ప్రాంతంలో పర్యటించాయి. ఒక బృందం తెగిన వంతెనను.. దెబ్బతిన్న పంటలను పరిశీలించగా..మరో బృంద సభ్యులు వరదలతో నష్టపోయిన బాధితులతో మాట్లాడి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఫొటో ప్రదర్శను తిలకించారు.9:25కి పర్యటనను ముగించుకుని ఖమ్మం జిల్లాకు బయల్దేరి వెళ్లారు.

# వసతిగృహాలు..అసౌకర్యాలకు నిలయాలు

**జనగామ –నవభూమి:** నిరుపేద విద్యార్థులకు ఉత్తమ విద్యతో పాటు వసతి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సంక్షేమ వసతిగృహాలను ఏర్పాటు చేసింది.ఉన్నతాధికారుల పర్యవేక్షణలోపం, వార్డెన్ల కొరత కారణంగా ఆ వసతిగృహాలు సమస్యల నిలయాలుగా మారాయి. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమశాఖలకు చెందిన 40 వసతిగృహాలు ఉన్నాయి. వీటిలో వందలాది మంది విద్యార్థులు ఉంటున్నారు. కొన్ని శిథిలావస్థలో ఉండగా, మరికొన్ని అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల వార్డెన్ల భర్తీకి పరీక్ష నిర్వహించిన ప్రభుత్వం ఫలితాల తుది జాబితా విడుదల చేస్తే, ఆయా స్థానాలు భర్తీ అయ్యే అవకాశాలు ఉన్నాయి..కొన్నేళ్ల నుంచి వార్డెన్ల భర్తీకి నిరీక్షణ..ఏళ్ల తరబడి వార్డెన్ పోస్టులు ఖాళీగా ఉండడంతో ఆ ప్రభావం వసతిగృహాల నిర్వహణపై పడుతోంది. చాలా చోట్ల వర్కర్లే వార్డెన్లుగా వ్యవహరిస్తుండడం గమనార్హం. ఒక్కో వార్డెన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించడంతో ఎక్కడా సరిగ్గా పనిచేయని పరిస్థితులు నెలకొన్నాయి. రెగ్యులర్ కుక్, కమాటీ, ఇతర పోస్టుల భర్తీ చేయకపోవడంతో భోజనం తయారీలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పలువురిని నియమిస్తుండడంతో నిర్వహణ వారి చేతుల్లోకి పోయిందన్న ఆరోపణలున్నాయి. వ్యాయామం, స్టడీ అవర్స్‌లో విద్యార్థులకు అల్పాహారం అందడం లేదన్న విమర్శలున్నాయి. సాయంత్రం ఐదు నుంచి తొమ్మిది గంటల వరకు స్టడీ అవర్స్, హోంవర్క్ పర్యవేక్షణ, మోటివేషన్, విద్యార్థుల ఆరోగ్య పర్యవేక్షణ ప్రక్రియ కొనసాగడం లేదు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతిగృహాల్లో సుమారు 20 మంది ఇన్‌ఛార్జి వార్డెన్లు ఉండడం గమనార్హం.కనీస సౌకర్యాలు కరవు..వసతిగృహాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. కొన్నింటిలో తాగునీరు, తదితర సదుపాయాలు కరవయ్యాయి. శిథిలావస్థకు చేరిన గదుల్లో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. విద్యుత్తు సమస్యలు నెలకొన్నాయి.. తీగలు వేలాడుతూ యమపాశాల్లా దర్శనమిస్తున్నాయి. స్నానాల గదులు అపరిశుభ్రంగా ఉన్నాయి. నిత్యం ఏదో ఒక సమస్యతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా, అడిగే వారు, బాగు చేయించే వారు లేక సర్దుకుపోతున్నారు. వసతిగృహాలపై అధికారులు దృష్టి సారించి, పేద విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని ప్రజలు కోరుతున్నారు.ఇబ్బందులు కలగకుండా చూస్తున్నాం..రవీందర్, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సంక్షేమ వసతిగృహాల్లో వార్డెన్ల కొరత ఉన్నప్పటికీ ఇన్‌ఛార్జులను నియమించి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చూస్తున్నాం. భర్తీ కోసం ప్రభుత్వం పరీక్ష నిర్వహించింది. తుది జాబితా విడుదలైతే ఖాళీ పోస్టులు భర్తీ అయ్యే అవకాశం ఉంది.

